తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM వరంగల్ : fb.com/vaartha

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 8+16 వెల: 8.00



మేము మీ నమ్మకాన్ని మరింత బలపరిచాం

ఫ్రెష్ లాక్ సాంకేతిక సహాయంతో

(మళ్లీ సీల్ చేయగల పౌచ్ లోపల)




FRESH LOCK మసాలా దినుసులు ఇక ప్రతి క్షణం తాజాగా సురక్షితం

ఇక రాజీ లేదు!

5 తరాల నుంచి... Jaha Jaye Rishtey Banaye

Goldiee®

SPICES

SPICES • HEENG • PICKLE • TEA • PAPAD • GULAB-JAMUN MIX • ONE-ONE NOODLES • VERMICILLI • INCENSE STICKS

/goldieegroup1980 /goldieegroup /goldieegroup /goldieegroup

www.goldiee.com 1800 123 201201 customercare@goldiee.com



శనివారం సచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# వరి, ఇతర విత్తనాల ఉత్పత్తి పెంచాలి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో వరి విత్తనాలతో పాటు, మిగిలిన పంటలకు సంబంధించిన విత్తనాల ఉత్పత్తిని పెంచాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఇందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెసుకోవాలన్నారు. సచివాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అన్ని కార్పొరేషన్ల ద్వారా రైతులకు మేలు జరుగుతుందనే భావన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ గోదాములు 100 శాతం సామర్థ్యంతో నిండుగా ఉండాలని, ఇవి కాళీగా ఉండి, ప్రైవేటు గోదాములు నిండుగా ఉంటే లోపం ఎక్కడనేది గమనించాలని స్పష్టం చేశారు. వివిధ సంస్థల వద్ద ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలన్నారు. ఆగ్రోస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని తెలిపారు. రాష్టంలో పామాయిల్ విస్తీర్ణం పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఏడాది నిర్దేశించిన లక్ష ఎకరాల సాగును పూర్తి చేసేలా చూడాలన్నారు. సూక్ష్మ సేద్యం కోసం రాయితీలు ఇస్తు ప్రోత్స హిస్తున్నామని వివరించారు.

**విదేశీ విద్యకు నలుగురు ఎంపిక**

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించే నిమిత్తం రాష్ట్ర వ్యావసాయ శాఖ ప్రతిభావంతులైన నలుగురు విద్యార్థులను ఫెలోషిప్‌కు ఎంపిక చేసినట్లు తుమ్మల తెలిపారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ యూనివర్సిటీల నుండి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులో ప్రతిభకలిగిన నలుగురిని ఈ ఫెలోషిప్‌కు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఒక్కో విద్యార్థికి రెండు సంవత్సరాలకు గాను 55.50 లక్షల రూపాయల చొప్పున ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

# రాష్ట్రంలో 8 మంది ఐఎఎస్‌ల బదలీ

## వాణిజ్య పన్నుల నుంచి శ్రీదేవి ఎస్సీ అభివృద్ధి శాఖకు..

## రవాణా, ఆర్అండ్‌బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** తెలంగాణలో 8 మంది ఐఎఎస్ అదికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్ బదిలీ అయ్యారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టి.కె. శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ చేశారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా ఎస్.ఎ.ఎం. రిజ్వీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్.శ్రీధర్ ఎస్సీ అభివృద్ధి శాఖ అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. రవాణా, ఆర్ అండ్ బి సంయుక్త కార్యదర్శిగా ఉన్న ఎస్.హరీశ్‌ను విపత్తుల నిర్వహణ విభాగం సంయుక్త కార్యదర్శిగా బదిలీ చేశారు. అయితే హరీశ్‌కు రవాణా,ఆర్ అండ్ బిశాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు. సూర్యపేట అదనపు కలెక్టర్‌గా ఉన్న సిహెచ్. ప్రియాంకను మున్సిపల్ శాఖ ఉప కార్యదర్శిగా బదిలీ చేశారు. సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్న చంద్రశేఖర్‌రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. వరంగల్ వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్‌గా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. అక్కడ ఉన్న సత్యనారాయణరెడ్డి బదలీ అయ్యారు.



# మియాపూర్‌లో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ చారిటీ కార్యక్రమాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** మియాపూర్‌లో వివేకానంద సేవా ఎన్జీఓ సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మద్దతును ఇచ్చింది. ఈ క్రమంలో ఎస్‌బిఐ తన చారిటీ కార్యక్రమాలను భాగంగా ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రష్మీ సిన్హా వివేకానంద సేవా సంగంలో అనాథ ఆడ పిల్లలకు గ్రాసరీయస్, హౌజరీ, హైజిన్ కేర్ వస్తువులను,టి.షర్టలను అందించారు. సీనియర్ సిటిజన్లకు బట్టలు అందించారు. సీనియర్ సిటిజన్ల కోసం మెడికల్ క్యాంప్‌లను నిర్వహించారు. వారి ఆరోగ్యం కోసం మందులు,టానిక్‌లు అందించారు. సంఘం ఆవరణలో రష్మీ సిన్హా మొక్కలు నాటారు. ఎస్‌బిఐ తరఫున చారిటీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అక్కడ ఎన్జీఓ ఆర్గనైజేషన్ 38 మంది ఆనాథ పిల్లలను, 47 మంది సీనియర్ సిటిజన్లకు ఉచితంగా వసతి సౌకర్యం ఏర్పాటు చేయడంతో రెగ్యులర్‌గా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ మిల్లి వర్మ, సెక్రటరీ అనితా శర్మ తదితరులు కూడా పాల్గొన్నారు.

# జలాశయాలు పూర్తిగా అడుగంటిపోయే పరిస్థితి

## మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి

## మంత్రి ఉత్తమ్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ(అంతగిరి)రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ జలాశయాలు పూర్తిగా నీళ్ల లేక అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు, ఈ మేరకు శనివారం ఆయన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాశారు.గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టిఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 నీరు నిల్వ ఉందని పేర్కొన్నారు. రంగనాయక్‌సాగర్‌లో 2.38 టిఎంసీలగాను ప్రస్తుతం 0.67 టిఎంసీలు,మల్లన్నసాగర్ 18 టిఎంసీలకు గాను ప్రస్తుతం 8.5 టిఎంసీలు,కొండపోచమ్మ సాగర్ 10 టిఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టిఎంసీలు మాత్రమే ఉన్నాయన్నారు.

# రేవంత్‌రెడ్డిది ప్రతిపక్షాలపై పంజా పాలన

## మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** రేవంత్‌రెడ్డిది ప్రజాపాలన కాదు,ప్రతిపక్షాలపై పంజా పాలన అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. సమస్యల గురించి ప్రస్తావిస్తే మైక్ కట్ చేశారని, నిరసన తెలిపితే మార్షల్స్‌తో సభ నుంచి బయటకు పంపించారని ఆయన మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్‌రెడ్డి తన వికృత రూపం బయటపడిందని, ప్రజలకు ఈ దౌర్భాగ్యం కలిగినందుకు తాను బాధ పడుతున్నట్లు తెలిపారు. శాసనసభ జరుగుతున్న తీరును చూసి కాంగ్రెస్‌తో స్నేహంగా ఉంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కూడా తప్పుపట్టారని ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సభా నాయకుడిలా కాకుండా ఆటవిక రాజ్యానికి రాజులా వ్యవహరించారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ సభ్యులు మంచిగా మాట్లాడుతున్న సందర్భంలో రేవంత్‌రెడ్డి తప్పుడు పత్రాలు తీసుకొచ్చి సభను పక్కదోవ పట్టించారని ఆరోపించారు. గత ప్రభుత్వంపై ఏడుపు,కెసిఆర్‌ను తిట్టడం,కౌరవులలాగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఉసిగొల్పడం తప్ప ఇంకోటి లేదని పేర్కొన్నారు.

# ఆగని డ్రగ్స్ దందాలు.. ఓవైపు అరెస్టులు, మరోవైపు స్మగ్లింగ్ జోరు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరం మాదకద్రవ్యాల వినియోగంలో ముంబాయి, గోవాలతో పోటీ పడి దూసుకుపోతోందని ఓ అధ్యయన సంస్థ పరిశీలనలో చాలా కాలం క్రితమే తేలింది. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ఐటి రంగంతో పాటు అనేక కార్పొరేట్ కంపెనీలు రావడం, రియల్ ఎస్టేట్ బలంగా వుండడం వంటి కారణాల వల్ల లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావడంతో దేశంలోని అనేక నగరాలతో పాటు పలు విదేశాలకు చెందిన యువత ఇక్కడకు రావడం ఏయేటికాయేడు పెరిగిపోతోంది. ఇదే సమయంలో ఈ యువతలో 25 శాతం వరకు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిందని ఆ సంస్థ సర్వేలో తేలింది. 2017లో హైదరాబాద్‌లో వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ రాకెట్ ఉదంతం మొదలుకొని తాజాగా పట్టుబడుతున్న విదేశీ, స్వదేశీ స్మగ్లర్ల వరకు పరి శీలిస్తే పోలీసు, అబ్కారీ విభాగాల విచారణ ఆశించినంత వేగంగా దందాలు ఆగడం లేదని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను సమూలంగా నాశన ం చేయాలని సర్కారు ఆదేశించిన దరిమిలా పోలీసు, అబ్కారీ విభాగాలతో పాటు కొత్తగా ఏర్పాటైన తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) డ్రగ్స్ స్మగర్లతో పాటు మాదకద్రవ్యాలను వాడుతున్న వారిని పదుల సంఖ్యలో అరెస్టు చేస్తుండడం మంచి పరిణామమే అయినా దీని తరువాత కూడా డ్రగ్స్ మాఫియా తన కార్యక లాపాలను కొనసాగిస్తుండం గమనార్హం.

రాష్ట్రంలో మాదకద్రవ్యాల మాఫియాను సమూలంగా పెకిలించాలన్న కాంగ్రెస్ సర్కారు సంకల్పం ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు. రాష్ట్రంలోని పట్టణాలతో పాటు గ్రామాలలో గంజాయి మొదలుకొని కొకైన్,

## నేరగాళ్ల పట్టివేతలో పోలీసులు, అబ్కారీ శాఖల వైఫల్యం

హెరాయిన్ వంటి ఏ రకమైన డ్రగ్స్ అయినా నిమిషాల వ్యవధిలో డోర్ డెలివరి అవుతుండడం బహిరంగ రహస్యమే. కొకైన్, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాల విషయం అటుంచి గంజాయి గురించి ఎంత చెప్పినా తక్కువేనని అనాలి. ఒకప్పటి గుడుంబా డెన్‌లన్నీ నేడు గంజాయి వనాలుగా మారిపోగా, పాఠశాల విద్యా ర్థులు మొదలుకొని కాలేజి విద్యార్థులు, ఐటి ఉద్యోగులు బడా కంపెనీల్లో పనిచేసే వారు ఇలా అనేక రంగాల వారిని డ్రగ్స్ మాఫియా తన ఉచ్చులో లాగుతూ వారి జీవితాలను నాశనం చేస్తోంది. 2017 జూన్ నెలలో వెలుగు చూసిన డ్రగ్స్ మాఫియా తెలుగు సినీ రంగాన్ని ఓ కుదుపు కు దిపేయడం తెలిసిందే. అప్పట్లో పదుల సంఖ్యలో సినీ రంగ ప్రముఖులను అబ్కారీ శాఖ విచారించడం తెలిసిందే. నైజీరియన్ డ్రగ్స్ డాన్ కెల్విన్ గ్యాంగ్ తెలుగు సినీ ప్రముఖులకు మాదకద్రవ్యాలను ఎలా సరఫరా చేసిందనేది కూడా అప్పట్లో అధికారులు రట్టు చేశారు. అప్పట్లో కెల్విన్‌ను విడిచిపెట్టకుంటే అప్పటి అబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్‌ను అం తమొందిస్తామని నైజిరియా నుంచి డ్రగ్స్ మాఫియా కేటుగాళ్లు ఏకంగా ఆయనకే ఫోన్‌లో బెదిరించినా దీనిపై ఎ లాంటి విచారణ జరగలేదు. దీని తరువాత నెథర్లాండ్ దేశానికి చెందిన మరో స్మగ్లర్ కమింగా ఏకంగా ఐటి కంపెనీలు, బడా వ్యాపారవేత్తలకు మాదకద్రవ్యాలు అంది స్తూ దొరికిపోగా ఈ కేసులో కూడా బడాబాబులతో పాటు ఐటి కంపెనీల ఉద్యోగులు ఎవరినీ అరెస్టు చేయలేదు. కెల్విన్, కమింగాల తరువాత అ నేక మంది నైజీరియ న్లు, ఆఫ్రికా దేశస్తులు, ఇంకొందరు భారతీయులు మాదకద్ర వ్యాలు అమ్ముతూపట్టుబడ్డారు. ఇదే సమయంలో గంజాయి అయితే లెక్కలేనంతగా పట్టుబడగా ఇప్పటికీ ఇదీ కొనసాగుతూనే వుంది. స్మగ్లర్లు అరెస్టయిన ప్రతీసారి వీరివెనుక వున్న వారిని పట్టుకుంటామని చెబుతున్నా ఆ తరువాత ఒకటి రెండు ఘటనలు మినహా మిగతా కేసులన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయి.

ఇక రాష్ట్రంలో డ్రగ్స్ అనేది లేకుండా చేసేందుకు సర్కారు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఇవి సవ్యంగా అమలవడం లేదనే వాదనలు వున్నా యి. మాదకద్రవ్యాలలో గంజాయి వాడకం మొదటి స్థానంలో వుండగా దీనిని స్మగ్లింగ్ చేస్తున్న వారితో పాటు వాడుతున్న వారిని కూడా అరెస్టు చేస్తుండడం ఇటీవల బాగా పెరిగింది మాదకద్రవ్యాల విషయంలో పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు ఇంత కఠినంగా వ్యవహరిస్తున్నా రాష్ట్రంలో నిత్యం పదుల కిలోల కొద్ది గంజాయి పట్టుబడుతూనే వుండడం విశేషం. ఈ గంజాయి ఎపిలోని వైజాగ్ ఏజెన్సీతో పాటు ఒడిషాలోని మల్కన్‌గిరి నక్సల్స్ ప్రభావిత ప్రాంతం నుంచి వస్తోంది. ఇదే సమ యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ గంజాయి సాగవుతుండడం గమనార్హం. రాష్ట్రంలోని మరికొన్ని చోట్ల రైతులు గంజాయి పంట సాగుచేస్తున్న వైనాన్ని పోలీసు లు, అబ్కారీ శాఖ అధికారులు రట్టుచేశారు. ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రంలో వస్తున్న గంజాయి, హాష్ ఆయిల్ పూర్తిగా ఆగాలంటే అక్కడి స్మగ్లర్ల భరతం పట్టాల్సిన అవసరం వుంది. ఇక రాష్ట్రంలో పట్టుబడుతున్న కొకైన్, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలు ఎక్కువగా ముంబాయి, గోవాల నుంచి వస్తున్నాయి. వీటి నివారణకు కూడా ఆయా రాష్ట్రాల పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్ చేబట్టాల్సి వుంది. గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలంటే వీటి మూలాలను నాశనం చేస్తేనే సాధ్యమని నిపుణులు అంటున్నారు. రాష్ట్రంలో మాదకద్ర వ్యాల కట్టడికి బడా స్మగ్లర్ల భరతం పడితే కానీ అసలు లక్ష్యం నెరవేరదని వార ంటున్నారు. ఇదే సమయంలో మాదకద్రవ్యాల కేసుల్లో పట్టుబడుతున్న వారిని కనీసం ఏడాది పాటు జైల్లో వుంచేలా చట్టాలను సవరించాలని, ఈలోపే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో విచారించి కనీసం మూడు నుంచి ఐదేళ్ల పాటు శిక్షలు పడేలా చూడాలని, డ్రగ్స్ వాడుతున్న వారికి కూడా శిక్షలు పడేలా చేయాలని నిపుణులు చెబుతున్నారు.

# జిఓ 317పై కేబినెట్ సబ్‌కమిటీ

## రెండు రకాల ప్రతిపాదలను కమిటీకి సమర్పించిన జిఎడి



**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జీవో 317 మూలంగా స్థానికతను నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకి న్యాయం చేయడం కోసం ప్రభుత్వం నియమించిన క్యాబినెట్ సబ్‌కమిటీ శనివారం సచివాలయంలో సమావేశమైంది. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సి ంహా అధ్యక్షతన సమావేశం జరగగా.. కమిటీ సభ్యులు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. వారితోపాటు అధికారులు సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా, విశ్రాంత ఐఏఎస్ అధికారులు శివశంకర్, బుసాని వెంకటేశ్వర్లు, క్యాబినెట్ సబ్‌కమిటీ కన్సల్టెంట్, జాయింట్ సెక్రటరీ సర్వీసెస్ జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. జీవో 317పై స్థానికతకి సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ క్యాబినెట్ కమిటీ ముందు ప్రతిపాదించింది. జీఏడీ ప్రతిపాదించిన అంశాలను సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర అడ్వే కట్ జనరల్‌తో సంప్ర దించి తుది నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని క్యాబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశిం చింది. అదేవిధంగా జీవో 46కి సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతోనూ కమిటీ చర్చించింది. జీవో 317 అమలు మూలంగా కొందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోవడమే కాకుండా.. ఇతర జిల్లాలకి వెళ్లాల్సి వచ్చింది. దీంతో ప్రస్తుతం వారు ఉమ్మడి జిల్లా వారే అయినప్పటికీ.. నాన్ లోకల్‌గా మారిన నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కోర్టు ఆవరణలోనే అల్లుడిని కాల్చిచంపిన మామ



**చండీగఢ్, ఆగస్టు 3:** పిల్లనిచ్చిన మామ కోర్టు ఆవరణలోనే అల్లుడినికాల్చి చంపిన ఘటన చండీగఢ్‌లో జరిగింది. కుటుంబ వివాదాల కారణంగా కోర్టుకు వచ్చిన అల్లుడిపైనే ఎఐజి స్థాయిలోఉన్న మాజీ అధికారి కాల్పులు జరపగడంతో బాది. తుడు ప్రాణాలు కోల్పోయాడు. హంత కుడిని పోలీసులు అరెస్టు చేసారు. ఇండియన్ సివిల్ అకౌంట్స్ అధికారిగా హర్‌ప్రీత్‌సింగ్ పనిచేస్తుంటే ఆతని మామ మల్వీందర్‌సింగ్ పంజాబ్ పోలీసు శాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జన రల్‌గా పనిచేస్తూ కొంతకాలం క్రితం సస్పెండ్ అయ్యారు. మల్వీందర్‌సింగ్ కుమార్తె డా.అమిత్‌జోత్‌కౌర్‌ను హర్‌ప్రీత్ పెళ్లాడారు. ఇద్దరిమధ్య వివాహానికి సంబంధించి వివాదం నడుస్తోంది. మధ్యవర్తిత్వ వ్యవహారంపై ఫ్యామిలీ కోర్టుకు శనివారం ఇరు కుటుంబాల సభ్యులు వచ్చారు. ఆ సమయంలో తాను వాష్‌రూమ్‌కు వెళ్లాలని, తనకు దార ఇచూపించమని హర్‌ప్రీత్‌ను మల్వీందర్ కోరాడు. కొద్దిసేపటికే మల్వీందర్ తుపాకీ బయటకు తీసి హర్‌ప్రీత్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ నేరుగా ఛాతీలోకి దూసుకు పోతుండగా అక్కడికక్కడ హర్‌ప్రీత్ కుప్పకూలాడు. రక్తపు మడుగులో ఉన్న ఆతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న బంధువులు పోలీసులకు అప్పగించారు.

# మంద గమనంలో గోదావరి.. భారీ వరదతో కృష్ణవేణి పరుగులు

## శ్రీరాంసాగర్‌లోకి 26వేల క్యూసెక్కుల స్వల్ప వరద

## నాగార్జునసాగర్‌లోకి వచ్చి చేరుతున్న 5లక్షల క్యూసెక్కుల వరద

## నిండని చెరువలు కుంటలు సాగువిస్తీర్ణంపై ప్రతికూలత

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** గోదావరి నది ఎగువ తీరంలో మందగమనంతో ప్రవహిస్తుండటంతో శ్రీరాంసాగర్ జలాశయం మొదలు కొని శ్రీపాద ఎల్లంపల్లి వరకు ప్రాజెక్టులలో అరకొర నీటినిల్వలు నిండగా కృష్ణవేణి నదితీరంలో ప్రాజెక్టులు నిండుకుండలా మారుతున్నాయి. కృష్ణానదిపై జూలై మూడో వారం వరకు డెడ్‌స్టోరేజిలో ఉన్న నాగార్జునసాగర్ 4.49 క్యూసెక్కుల వరద వస్తుండగా గోదావరి ఎగువన ఉన్న ఎస్సారెస్పీలోకి 25750 క్యూసెక్కుల వరద వస్తున్నది.

1,091 అడుగల ఎత్తులో 80.50 టిఎంసిల నీరు గరిష్టంగా నీటిని నిలిపి వుంచే సామర్థ్యం కలిగిన ఎస్సారెస్పీలో 1079అడుగల ఎత్తులో 42.81టిఎంసిలనీరు మాత్రమే ప్రస్తుతం అందులో ఉంది. నాగార్జునసాగర్‌లో 590 అడుగుల ఎత్తులో 312 టిఎంసిల నీరు గరిష్టంగా నీటిని నిలుపుకొనే అవకాశం ఉండగా ప్రస్తుతం అందులో 563 అడుగుల ఎత్తులో 240.83టిఎంసిలు నిలిచి ఉంది. జూరాల ప్రియదర్శిని డ్యామ్ కు సైతం 2.90లక్షల వరద వస్తున్నది దిగువకు2.66లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. జలాశయంలో 7.22 టిఎంసిలు నీరు ఉంది.

# డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడుతున్న టి.నాబ్

## మొదటి ఆరు నెలల కాలంలో రూ.84.3 కోట్ల మాదకద్రవ్యాల జప్తు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు ఏర్పాటైన టి.నాబ్ ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో (జనవరి నుంచి జూన్ వరకు) రాష్ట్ర వ్యాప్తంగా 84.30 కోట్ల రూపాయల డ్రగ్స్‌ను జప్తు చేసింది. జంట నగరాలు, శివారు ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల లో టి.నాబ్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిపి నిర్వహించిన దాడుల్లో ఈ సరుకు జప్తు అయ్యింది, వీటి విలువ మార్కెట్లో 84 కోట్ల రూపాయలుగా వుండగా అంతర్జాతీయ మార్కెట్లో రూ. 800 కోట్ల వరకు వుంటుందని అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్‌లో హెరాయిన్, కొకైన్‌తోపాటు గంజాయి ఎక్కువగా వుండడం గమనార్హం.

# రూ.56 లక్షల కోట్ల సంపద ఆవిరి

## ఆశించిన స్థాయిలో లేని ఆదాయ ఫలితాలు

## అమెజాన్, నాస్‌డాక్, లారీఎలిసన్ తదితర కంపెనీలకు భారీ నష్టం

**న్యూయార్క్, ఆగస్టు 3:** ప్రపంచస్థాయి టెక్ కంపెనీల యజమానుల సందపలో 68 బిలియన్ డాలర్లు ఆవిరి అయ్యాయి. వారాంతంలో ముగిసిన సూచీల సమాహారం పరిశీలిస్తే ఈక్విటీరంగంలో ఈబిలియనీర్ల సంపద భారత కరెన్సీలో 56 లక్షలకోట్ల రూపాయలవరకూ క్షీణత నమోదయింది వీటిలో అమెజాన్ యజమాని జెఫ్ బెజోస్ ఎక్కువ నష్టపోయారు. ఆదాయ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో టెక్ బిలియనీర్ల సంపదలో భారీ క్షీణత ఉంది. ప్రపంచంలోని పెద్ద టెక్ బిలియనీర్ల సంపదలో ఎంత క్షీణత కనిపించిందో ఈ వివరాలు తేటతెల్లంచేస్తున్నాయి. ఈనెల 2వ తేదీ అమెజాన్‌షేర్లు 8.8శాతంపడిపోయాయి. అంటే కంపెనీ మార్కెట్ విలువలు 134 బిలియన్ డాలర్లు పడిపోయాయి. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ భారీ స్థాయిలో నష్టపోవాల్సి వచ్చింది. ఒక్కరోజులో బెజోస్‌కు ఇది మూడో భారీ నష్టం అంతకుముందు 2019 ఏప్రిల్‌లో ఆతడు విడాకులు ప్రకటించినతర్వాత 36 బిలియన్ డాలర్ల నష్టం చవిచూసాడు. తర్వాత ఏప్రిల్ 2022లో అమెజాన్‌షేర్లు 14శాతం పతనం అయ్యాయి. నాస్‌డాక్ 100 సూచీ 2.4శాతం పడిపోయినట్లు బ్లూంబర్గ్ ప్రకటించింది. లారీ ఎలిసన్ (ఒరాకిల్) యజమాని ఎలాన్‌మస్క్ వంటి టెక్ బిలియనీర్ల సంపద వరుసగా 4.4 బిలియన్ డాలర్లు, 6.6 బిలియన్ డాలర్లు నష్టపోయారు. సెర్గీ బ్రిన్, లారీపేజ్, మార్క్ జుకర్‌బర్గ్ వంటి ఇతర పెద్ద బిలియనీర్లుకూడా తమ కంపెనీ షేర్లట్రేడింగ్‌లో భారీగా నష్టపోయారు.వారి నికరవిలువ మూ డు బిలియన్ డాలర్లకుపైగా క్షీణించింది. ఈనెల 2న ఒక్కరోజే 68 బిలి యన్ డాలర్లు అంటే రూ.56 లక్షలకోట్ల సంపద నష్టపోయారు. గడచిన మూడు వారాల్లో కొన్ని నిరుత్సాహకర ఆదాయ నివేదికలు, కృత్రిమ మేధపై ఆధార పడటం వంటివి ఈ కంపెనీల లాభాల నివేదికలను ప్రభావితం చేసాయి.

# నిరుద్యోగులను గాలికి వదిలేసిన బిఆర్ఎస్

## పార్టీ అగ్రనేత రాహుల్ ఆదేశంతో రేవంత్

## జారీచేసిన జాబ్ క్యాలెండర్: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేళ్ళలో జాబ్‌క్యాలెండర్ ప్రకటించకుండా నిరుద్యోగులను గాలికి వదిలికివేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాహుల్ ఆదేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటించి నియాకాలను చేపట్టడానికి కృషిచేస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నీళ్ళు నిధులు నియామకాలపేరుతో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మొదలైందని కానీ గత పదేళ్ళుగా ప్రాథమిక అంశంను బిఆర్ఎస్ మరుగున పెట్టిందని అన్నారు. ఆ కలను సోనియా గాంధీ నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్రం ఇవ్వడమే కాదు ఇక ఆచరణలో వాటిని పెట్టడానికి ముఖ్యమంత్రికి దిశను నిర్ధేశించ`నున్నారు. గ్రూప్ 2 పరీక్షను గత ప్రభుత్వం వాయిదావేయడానికి పంతాలకు పోతే ప్రజాప్రభుత్వం యువత కోరగానే పోస్ట్‌పోన్ చేసింది. సిఎం డిప్యూటీసిఎంలకు విద్యార్థి నిరుద్యోగుల పక్షాన ధన్యావాదాలు తెఇపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేసిన నిరుద్యోగుల ఆశలు నెరవేర్చుతామని ఆయన ప్రకటించారు.

**ఆస్తి పన్ను మదింపు స్వాగతిస్తున్నాం : నిరంజన్**

ఆస్తిపన్ను మదింపును స్వాగతిస్తున్నామని టిపిసిసి సీనియర్ వైస్ ప్రసిడెంట్ నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడతూ రాష్ట్రప్రభుత్వం సామాన్యుడికి భారం పడకుండా వారే తమ ఆస్తిపన్నును లెక్కించి పన్ను కట్టే విధంగా ప్రభుత్వం చొరవచూపాలని కోరారు. వీదికుక్కల దాడిలో పిల్లలు చనిపోతున్నా జంతు హింస తగదని పెటా నిరసనలు చేయడం తగదని నిరంజన్ అన్నారు. బోనాలు మొహరం ఊరేగింపులను భగ్నంచేయడానికి పేటా దృష్టిపెట్టడం దురదృష్టకరం అని ఆయన ఆవేదన చెందారు. జంతరక్షణ సంస్థలు కుక్కలకు స్టెరిలైజ్ చేయాలని చెప్పడం తగదని కరిచి చంపే కుక్కలకు స్టెరిలైజ్ చేస్త ఏం అవుతుందిని ఆయన ప్రశ్నించారు.

# మరో మూడురోజులపాటు ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు

## దక్షిణాదికి కూడా 48 గంటలపాటు ఒక మోస్తరు నుంచి భారీ వర్షం



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశవ్యాప్తంగా గడచిన కొన్ని రోజులుగా వర్షాలు భీభత్స ం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో రెండురోజులపాటు దేశంలోని అనేక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని వెదర్ రిపోర్టు తెలిపింది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల కారణంగా భారీప్రాణ ఆస్తినష్టంజ రగ్గా మరోవైపు వాయనాడులో కొండచరియలు విరిగిపడటంతో 300 మందికిపైగాప్రాణాలు కోల్పోయారు. ఈక్రమంలో ఈనెల ఆరవ తేదీవరకూ హిమాచల్‌లోని పది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరించింది. అదే సమయంలో బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో రాబోయే 36 గంటలపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు కూడా వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. నేటితోపాటు వచ్చే రెండురోజులు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా హరిద్వార్, డెహ్రాడూన్, తెహ్రీ, రుద్రప్రయాగ్, నైనిటాల్‌లలో ఇప్పటివరకూ 16 మంది మరణించారు. ఆగస్టు ఒకటవ తేదీ రాత్రి భారీ వర్షాలు కొండచరియలు విరిగిపడటంతో ఐదువేల మందికిపైగా యాత్రీకులు కేదార్‌నాథ్ యాత్రకాలినడక మార్గంలో చిక్కుకుపోయారు. లించోలి, భింబాలి ప్రాంతాల్లో చిక్కుకున్న ఐదువేలమందికిపైగా యాత్రీకులను సిఆర్‌పిఎఫ్ సిబ్బంది రక్షించారు. ఇందుకోసం చినూక్, ఎంఐ17సహా ఏడు హెలికాప్టర్లసాయంతో యాత్రీకులనుతరలించారు. అందువల్లనే కేదార్‌నాథ్‌ను రెండురోజులపాటు మూసివేసారు. ఉత్తరాఖండ్‌లోకూడా మరో 48 గంటలపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఐఎండి అంచనాల ప్రకారం ఆదివారం నుంచి మధ్యప్రదేశ్, కొంకణ్‌గోవా, మహారాష్ట్ర, గుజ రాత్‌లలో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్ముకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్రలోని విదర్భ, ఛత్తీస్‌గఢ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, అస్సా ం, మేఘాలయ నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, కేరళ, కోస్తాకర్ణాటకల్లో ఏడు సెంటీమీటర్లమేర వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. హర్యానాలో రుతుపవనాలు మరోసారి చురుగ్గా మారాయి. గత 24 గంటల్లో హర్యానాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అదేవిధంగా తెలంగాణలోకూడా వచ్చే నాలుగురోజులపాటు భారీ వర్షాలుంటాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌పరంగాచూస్తే ఈనెల 6వ తేదీవరకూ ఎపి వ్యాప్తంగా వర్షాలుంటాయని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్లనే ఈవర్షాలు మరింత ఉధృతంగా ఉంటాయని వెల్లడించింది.

# ఎల్ఆర్ఎస్ సత్వరపూర్తికి చర్యలు

>> 70వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4లక్షల 28వేల 832 దరఖాస్తుల స్క్రూటీని చేసి 60వేల213 దరఖాస్తులను ఆమోదించి, సదరు భూముల క్రమబద్ధీకరణ చేశామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దాదాపు 20లక్షలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని ప్రారంభించాలని, 4 దశలలో ఎల్ఆర్ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవిన్యూఇన్‌స్పెక్టర్, నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్‌ఫర్‌గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్‌లైన్‌లో ఫిల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్‌లతో చెక్ చేసి 2లక్షల5వేల 562 దరఖాస్తులను గుర్తించి, సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీని కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవిన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్‌స పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్‌జోన్,నాలా, చెరువులు, హెరిటేజ్, బిల్డింగ్, డిఫెన్స్‌ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు.

